క్లుప్తంగా

మంత్రి వేణు పరామర్శ



శేషారత్నం చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న మంత్రి వేణు, చందన నాగేశ్వర్

కడియం: శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర సతీమణి శేషారత్నం మృతికి మంత్రి వేణు సంతాపం తెలిపారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్‌తో కలిసి పొట్టిలంకలో నాగేంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. శేషారత్నం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పరామర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, పార్టీ నాయకులు నక్కా రాజబాబు, పొట్టిలంక సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి ఉన్నారు. కాగా.. శేషారత్నం (60) అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు.

కొత్తపల్లి కుటుంబానికి పరామర్శ

ప్రముఖ నర్సరీ రైతు కొత్తపల్లి కిట్టయ్య మృతికి మంత్రి వేణు సంతాపం వ్యక్తం చేశారు. బుర్రిలంకలోని కిట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దూలం వెంకన్నబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, పార్టీ నాయకులు నక్కా రాజబాబు, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, పార్టీ నాయకులు కొత్తపల్లి శివాజీ, మూర్తి, నర్సరీ రైతులు ఉన్నారు.

బోటు కార్మికుల ఆందోళన

ధవళేశ్వరం: స్థానిక గాయత్రీ ఇసుక ర్యాంపులో డ్రెడ్జింగ్ బోట్లతో తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరుతూ బోటు కార్మికులు ఆందోళన చేపట్టారు. బ్యారేజీకు మూడు కిలోమీటర్లలోపు ఇసుక తవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఇరిగేషన్, మైన్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డ్రెడ్జింగ్ బోట్ల కారణంగా బోటు కార్మికులు రోడ్డున పడుతున్నారన్నారు. ఆందోళనలో బోటు కార్మిక సంఘం నాయకులు వెంకట్రావు, సునీల్, శ్రీను, అప్పన్న పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

సీతానగరం: ఇనుగంటివారిపేటలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యం లక్ష్మి, వైస్ చైర్మన్ సత్యం మోహనరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం నుంచీ బాబా వారికి ప్రత్యేక పూజలు చేశారు. ద్వారకామాయి ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 11.30 గంటల నుంచి రెండు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

బీఎంసీయూల ద్వారా పాల సేకరణ



భూపాలపట్నంలోని బీఎంసీయూను పరిశీలిస్తున్న జేసీ తేజ్ భరత్

రాజానగరం: అమూల్ పాల సేకరణ కేంద్రాల ద్వారా జిల్లాలోని పాడి రైతులకు మద్దతు ధరను అందించి, పాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్ అన్నారు. మండలంలోని భూపాలపట్నంలో ఏర్పాటు చేసిన బల్క్ మిల్క్ యూనిట్ (బీఎంసీయూ)ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ యూనిట్ ద్వారా శీతలీకరణ కోసం 46 జగనన్న పాల సేకరణ కేంద్రాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. మార్చి ఒకటి నుంచి భూపాలపట్నం బీఎంసీయూ పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గుజరాత్ నుంచి పాల శీతలీకరణ కేంద్రానికి అవసరమైన పరికరాలు వచ్చాయని, వాటిని బిగించి గురువారం ట్రైల్ రన్ నిర్వహిస్తారన్నారు. ప్రస్తుతం సుమారు 5 వేల లీటర్ల పాల సేకరణను లక్ష్యంగా చేసుకుని కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్‌జీటీ సత్యగోవింద్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి, ఎంపీడీఓ ఎన్.జ్యోతిర్మయి పాల్గొన్నారు.

జంబూపట్నం బీఎంసీయూ పరిశీలన

మధురపూడి: కోరుకొండ మండలం జంబూపట్నంలోని బల్క్ మిల్క్ యూనిట్‌కు పాల శీతలీకరణ కోసం 46 జగనన్న పాలవెల్లువ కేంద్రాల ద్వారా పాలసేకరణ జరుగుతుందని ఈ మేరకు గ్రామ సభలు నిర్వహించి, తీర్మానాలు పూర్తయినట్టు జేసీ తేజ్ భరత్ తెలిపారు. జంబూపట్నం బీఎంసీయూ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు.

ఘనంగా టైలర్స్ డే

రాజానగరం: మండలంలోని మదర్ థెరిసా టైలర్స్ యూనియన్ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్‌డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి, విలియమ్స్ హోం చిత్రపటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు పంచారు.

పాడి రైతులకు అమూల్యం

- గ్రామాల్లో సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మరో ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం



పాల సేకరణ కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రాజ్ మనోజ్

కడియం: వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నారు. ముఖ్యంగా పాడి రైతులకు ప్రయోజనం చేకూరేలా అమూల్ పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కడియం మండలంలో ఐదు గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలను మార్చి ఒకటి నుంచి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. వీటి ద్వారా మండల పరిధిలోని పాడి రైతుల నుంచి పాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సేకరిస్తారు. ప్రస్తుతం రైతులకు కేంద్రం పనితీరు, పాల సేకరణ ధర, సేకరణ విధానం, పాల నాణ్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. కడియం, వేమగిరి, మాధవరాయుడుపాలెం, జేగురుపాడు, కడియపులంక గ్రామాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. వీటి నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగిస్తారు. నిర్వాహకులు పాడి రైతులై ఉండాలి.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రభుత్వం ద్వారా పాలసేకరణ కేంద్రాలు గతంలో కూడా ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు వాటిని తీవ్రంగా నిర్లక్ష్యం చేశాయి. దీంతో ప్రైవేటు పాల సేకరణ కేంద్రాలకు మాత్రమే పాడి రైతులు తమ పాలను విక్రయించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో రైతులకు లభించే మొత్తం, సేకరణ విధానంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాడి రైతులకు జరిగే ఈ నష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి న్యాయమైన ధర లభించేలా చర్యలు చేపట్టింది. అమూల్ సంస్థతో కలిసి పాల సేకరణ కేంద్రాలను నెలకొల్పేందుకు నిర్ణయించింది. నాణ్యమైన పాలు లీటర్‌కు రూ.వంద వరకూ లభించనున్నాయి. ప్రతి పది రోజులకు ఒకసారి రైతులకు సొమ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

అత్యాధునిక యంత్రాలు

ఈ కేంద్రాల్లో అత్యాధునికమైన యంత్రాలను అందుబాటులో ఉంచుతారు. తద్వారా పాలలో వెన్నశాతం నిర్ధారణలో ఎటువంటి అవకతవకలు జరక్కుండా చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం కొందరు ప్రైవేటు పాలసేకరణ కేంద్రాల వారు వెన్నశాతం నిర్ధారణలో మోసాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిని అరికట్టి రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా వీటికి పాలను సరఫరా చేసే రైతులకు తక్కువ వడ్డీకే పాడి పశువులను కొనుగోలు చేసేందుకు రుణాలను కూడా అందించి పాడి పరిశ్రమను ప్రోత్సహించనున్నారు. కడియం మండలం పరిధిలో సుమారు అయిదు వేలకు పైగా పాడి పశువుల ఉన్నట్లు అంచనా. పాడిపై ఆధారపడి దాదాపు 400 మంది రైతులు ఉన్నారు. వీరంతా ప్రైవేటు పాల సేకరణ కేంద్రాలకు పాలను అమ్ముతున్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

> అమూల్ పాల సేకరణ కేంద్రాలకు పాడి రైతులకు సరఫరా చేసే పాలకు న్యాయమైన ధరను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే కడియం మండలంలో అయిదు గ్రామాల్లో సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ఈ కేంద్రాలకు పాలు సరఫరా చేసి, ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలను రైతులు వినియోగించుకోవాలి. సేకరణ విధానం మొత్తం పారదర్శకంగా ఉంటుంది. ఈ మేరకు ఇప్పటికే రైతులకు అవగాహనా సమావేశాలు కూడా నిర్వహించాం. ఇప్పటికే సంబంధిత యంత్రాలు మూడు కేంద్రాలకు చేరాయి.
>
> – జి.రాజ్ మనోజ్, ఎంపీడీవో, కడియం

తాగునీటి సమస్యకు మోక్షం



కోనేరుపేటలో తాగునీటి కుళాయిని ప్రారంభిస్తున్న చెల్లుబోయిన నరేన్

రాజమహేంద్రవరం రూరల్: పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని కోనేరుపేటలో తాగునీటి సమస్యకు మంత్రి వేణు చొరవతో మోక్షం లభించింది. ఇటీవల స్థానికులు ఆ విషయాన్ని మంత్రి వేణు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం మంత్రి తనయుడు చెల్లుబోయిన నరేన్ చేతుల మీదుగా కోనేరుపేటలో గోదావరి తాగునీటి కుళాయిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేన్ మాట్లాడుతూ మంత్రి వేణు ఇలాంటి సమస్యలను తీరుస్తూ, మీకు అందుబాటులో ఉంటూ, అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చీరా రాజు, నక్కా రాజేంద్రనాథ్, గర్రె చిన్ని, బంగారు రాజు, మేడి త్రిమూర్తులు, పిల్లా లక్ష్మణరావు, సుందరపల్లి అనిల్, దాసరి శివ కుమార్, యజ్జాల రాంబాబు, మద్దెల రమణ, అల్లంపల్లి శ్రీనివాస్, పల్లేటి చిన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి



24వ డివిజన్‌లో చిరు వ్యాపారితో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

- ఎంపీ, సిటీ కో ఆర్డినేటర్ భరత్‌రామ్
- 24వ డివిజన్‌లో పర్యటన

రాజమహేంద్రవరం సిటీ: ' నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాను, ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తాను' అని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ తెలిపారు. ఆయన బుధవారం స్థానిక 24వ డివిజన్‌లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. వార్డులో సమస్యలు ఏమైనా ఉంటే, పరిష్కార చర్యలు చేపడతానన్నారు. చిరు వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. గోదావరి గట్టును హైదరాబాద్ ట్యాంక్ బండ్ కంటే అద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అజ్జరపు వాసు, 24వ డివిజన్ ఇన్‌చార్జి అరవ సురేష్, బెజవాడ రాజ్ కుమార్, కాంతారామ్ పటేల్, అందనాపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి నిరంతర కృషి

రాజమహేంద్రవరం సిటీ: నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. పుష్కర్ ఘాట్ సమీపంలోని చిత్రాంగి ప్యాలెస్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లాలాచెరువు నుంచి క్వారీ సెంటర్ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బీటీ రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి భూమిపూజ నిర్వహించారు. షణ్ముఖ నగర్ అడ్డ వీధుల నుంచి లాలా చెరువు జంక్షన్ వరకూ గల లాలాచెరువు క్వారీ బీటీ రోడ్డు అభివృద్ధికి, దిశ పోలీసు స్టేషన్ రోడ్డు ఆజాద్ చౌక్ నుంచి ముగ్గుపేట జంక్షన్ వరకూ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నగరంలోని అన్ని రహదారులను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గుత్తుల మురళీధర్, అజ్జరపు వాసు, పీత రామకృష్ణ, పోలు విజయలక్ష్మి, బర్రే కొండబాబు, మజ్జి అప్పారావు, బురిడి త్రిమూర్తులు, నల్ల రామాంజనేయులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ భరత్‌రామ్

దేశానికి సైనికుడు.. పేదలకు వలంటీర్

- వారి సేవలు అభినందనీయం
- మంత్రి వేణుగోపాలకృష్ణ



వలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: దేశానికి సైనికుడు ఎన్ని సేవలు అందిస్తున్నాడో, పేదలకు వలంటీర్ కూడా అలాగే సేవ చేస్తున్నాడని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. కొంతమూరు సెంటర్‌లోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో బుధవారం మధ్యాహ్నం కోలమూరు, కాతేరు, వెంకటనగరం, తొర్రేడు గ్రామాల వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వేణు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్న వలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. కరోనా వంటి విపత్కర సమయంలోనూ వీరు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. వలంటీర్లను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం నగదు పురస్కారాలను అందజేస్తోందన్నారు. సేవా వజ్రగా ఎంపికైన సాదే ప్రేమ ప్రవక్తి (కాతేరు సచివాలయం 3), సేవారత్నలు దుర్గాభవాని (కోలమూరు-2), అల్లంపల్లి లావణ్య (కోలమూరు-3), విన్నకోట శిరీష(కాతేరు-4), పొన్నగంటి శివలక్ష్మి (కాతేరు-3), కోసూరి ఉష (కాతేరు-5), వలంటీర్లను పతకాలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌అండ్‌ఆర్డీ డి.బాబూరావు, పంచాయతీ కార్యదర్శులు విజయారెడ్డి, చెరుకూరి రాణి, మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



ధవళేశ్వరంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

అంగన్‌వాడీ టీచర్ల సేవలు మరువలేనివి

ధవళేశ్వరం: పిల్లలను ఆదరించి, వారి సంరక్షిస్తూ ఎదుగుదలకు దోహదపడే అంగన్‌వాడీ టీచర్లు , సహాయకుల సేవలు మరువలేనివని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. ధవళేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్లో బుధవారం అంగన్‌వాడీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వేణు మాట్లాడుతూ అమ్మను మించిన దైవం లేదని అటువంటి పాత్రను పోషిస్తున్న మీరందరూ ధన్యులని అన్నారు. దేశ ప్రజలందరూ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా జీవిస్తున్నామంటే దానికి కారణం ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఫలితమేనని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాకానుక, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, విదేశీ విద్యాదీవెనను అమలు చేస్తూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నక్కా రాజబాబు, తలారి వరప్రసాద్, దొంతంశెట్టి చిన వీరభద్రయ్య, పెయ్యల రాజేష్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పెన్నుల వితరణ



పెన్నుల పంపిణీలో పాల్గొన్న చిన్న వెంకన్నబాబు స్వామీజీ

ప్రకాశం నగర్: శ్రీమహాలక్ష్మి అమ్మవారి దివ్య ప్రసాదంగా ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు సుమారు 4 వేల పెన్నులను పంపిణీ చేస్తున్నట్టు గాడాల శ్రీమహాలక్ష్మి సమేత చిన్న వేంకటేశ్వరస్వామివారి పీఠాధిపతి చిన్న వెంకన్నబాబు తెలిపారు. దానవాయిపేటలోని భాష్యం జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం సుమారు 400 పెన్నులను ప్రిన్సిపాల్ ఎస్.రవికుమార్‌కు అందించారు. భాను జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జక్కంపూడి సత్యనారాయణకు 200 పెన్నులను అందజేశారు. చిన్న వెంకన్న బాబు మాట్లాడుతూ సర్వే జనా సుఖినోభవంతు చారిటబుల్ ట్రస్టు, శ్రీమహాలక్ష్మి సమేత చిన్న వేంకటేశ్వరస్వామి పీఠం, మన గుడి – మన భారతీయ ఆధ్యాత్మిక సంపద, రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శనివారపు ధనరాజు, పడాల పండు, దివాన్ చెరువు సొసైటీ చైర్మన్ గంగిశెట్టి సోమేశ్వరరావు, నిర్మల జ్యోతి కుమారి, సైకాల జిస్టు అనంతలక్ష్మి, బసా సత్యనారాయణ, సేవా సమితి జాతీయ కార్యదర్శి మద్ది శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళా కారాగారం పరిశీలన



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రత్యూష కుమారి

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి బుధవారం సాయంత్రం సందర్శించారు. అక్కడి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సహనంగా ఉండాలని, ఆవేశంలో చేసిన పనుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు పొందడం ఖైదీల హక్కు అని, ఖైదీల తరపున వాదించేందుకు న్యాయవాది లేకపోతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా పారా లీగల్ వలంటీర్ల ద్వారా జిల్లా న్యాయ సేవాధికారసంస్థకు తెలపాలని సూచించారు. అనంతరం 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి, ప్యానల్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న కోర్టు కేసుల వివరాలను, బెయిల్ పిటిషన్లు, అప్పీళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు.

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా

రాజానగరం: జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి నేటి వరకూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, పేదలకు అండగా నిలిచారని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ఆయనే ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకు మీరంతా రాబోయే ఎన్నికలలో ఓట్ల ద్వారా అభిమానాన్ని చాటాలని కోరారు. మండలంలోని రఘునాథపురంలో బుధవారం రాత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, ఆయా కుటుంబాలకు అందిన తీరును గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో చిన్న సాయం కావాలన్నా ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడేవారో తెలియజేస్తూ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వలంటీర్లు అందిస్తున్న సేవలను, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరును వివరించారు. జగనన్న పాలనలో పొందిన ప్రయోజనాలను ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలి

- డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సూర్యనారాయణ
- ఘనంగా సైన్స్ దినోత్సవం



డైట్‌లో సైన్స్ ప్రాజెక్టులను తిలకిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సూర్యనారాయణ



కెమిస్ట్రీ లెక్చరర్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరరావు తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: ఛాత్రోపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక రంగాలలో శాస్త్రీయ దృక్పథం పెంచుకుని, పిల్లలను మంచి శాస్త్రవేత్తలుగా తయారు చేయాలని ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్) ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేవీ సూర్యనారాయణ అన్నారు. డైట్ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సైన్స్ అధ్యాపకుడు కె.గంగాధర్ మాట్లాడుతూ మనిషిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకు వచ్చేదే సైన్సు అన్నారు. ఛాత్రోపాధ్యాయులు సుమారు 20 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేవీ సూర్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జానకీ దేవి, రామకృష్ణ, వీరభద్రరావు, డీఎస్‌వీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ప్రకాశం నగర్: స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆర్కే రామచంద్ర అధ్యక్షతన సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అకాడమిక్ గైడెన్స్ అధికారి డాక్టర్ సీహెచ్ తులసి, జిల్లా ఫిషరీస్ అధికారి వి.కృష్ణారావు, సీటీఆర్ఐ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త కె.సరళ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కళాశాలలోని 13 మంది అధ్యాపకులకు కళాశాల అంతర్గత పరిశోధనా ప్రాజెక్టులను మంజూరు చేశారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు.

శ్రీ చైతన్య స్కూల్లో..

సీతంపేటలోని శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల రసాయన విభాగ అధ్యాపకుడు టి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ముందుగా ఆయనకు ప్రిన్సిపాల్ పి.ఉమా మహేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ప్రాజెక్ట్‌లు తయారు చేసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ పి.మహేశ్వరరావు బహుమతులు అందించారు. ఏజీఎం ఎంవీ సురేష్, రీజినల్ ఇన్‌చార్జి వై.రామాంజనేయులు, ఉదయ్ శంకర్, కో ఆర్డినేటర్ రామారావు, డీన్ కె.రాజు పాల్గొన్నారు.